| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | and to stop the trains on the call, instigation and provocation of the above leader to i.e., on 16.10.11 at 10:30 hours they all came on the Rly track by forming unlawful assembly on the Rly track stopped the up BCN goods train from 11:05 hours to 11:15 hours near the outskirts of Khanjapur village. In this case A21 to A25 arrested, Court convicted them and fine Rs.1000/- imposed each Vide CC No.470/ 2020. In the charge sheet A1 to A20 not arrested. K.Chandra shekar Rao shown as A1. | | |
| | | | 5) FIR No.91/ 2011Police Station:Govt. Railway Police, Vikarabad (No Charge sheet filed/Not charged) | U/s.147,341,447 ,188,109 R/w Sec.149 of IPC and Sec.150 of IR Act On 15.10.11 at 12:30hrs the complainant Sri G.T.Arsu, Dy. SS Tandur Rly Station lodged complaint stating that the Telangana political Joint action committee,TRS and some other political parties and JAC have given call for Rail roko and their leaders and provoked the general public, employees, businessman, students and others to come on the RLY track and stop the trains on the call, instigation and provocation of the above leaders and accordingly forming unlawful assembly on the RLY track stopped the BCN goods train from 10:55 hours to 11:15 hours near the out skirts of Khajapur village K.Chandra shekar Rao was shown as A-1 | | |
| | | | 6) FIR No:81/ 2011 Police Station:CCS Hyderabad (No Charge sheet filed/Not charged) | U/s.147,148,382, 149 of IPC On 10.03.2011 at 19.50hrs received a written complaint from Sri N.Prasad yadav S/o N.Muthyalu Yadav age 26 years Occ: Journalist in 2-24 Channel in which he stated that while he was taking the visual of police vehicles which were burnt by Telangana agitators anticipated in the Million March Program me at tank bund, on seeing him the 2 agitators snatched his camera (Panasonic 3CCD, worth about Rs. 30,000) and thrown in Hussain sagar lake water. K.Chandrashekar Rao shown as A-2 | | |
| | | | 7) FIR No:80/ 2011Police Station:CCS | U/s.147,148,38 2,149 of IPC On 10.03.2011 | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | Hyderabad (No Charge sheet filed/Not charged) | at 19.40hrs received a written complaint from Sri D.Surya Prakash S/o Denial, aged 26 years Occ: Videographer in ETV-2, in which he stated that while he was taking the visual of Police vehicles Which were burnt by Telangana agitators participate in the Million March Programme at Tank Bund, on seeing him the agitators snatched his camera(Panasonic 3CCD) worth Rupees about 30,000/- and thrown in Hussain Sagar Lake water, K.Chandra shekar Rao was shown as A-2 | | |
| | | | 8)FIR No:79/ 2011. Police Station:CCS Hyderabad (No Charge sheet filed/Not charged) | U/s.324,147,14 8,324,382 of IPC On 10.03.2011 at 19.30hrs received a written complaint from Sri K.Raju S/o Bikshapathi age 29 years Occ: Journalist in TV-5 Channel, Hyderabad stating that on while he along with others were taking the Photograph of Telangana Agitators who were participated Million March Programme on seeing them all of sudden the Agitators aggressed started abusing in filthy language beat with hands gave fist blows to the above said person and they snatched P-2 Camera, 2 Mikes Cordless Mike, 3 Logos thrown in the Hussain Sagar Lake Water. K.Chandra shekar Rao shown as A-2 in the above case | | |
| | | | 9)FIR No:201/ 2009. Police Station: Chennur Ramagundam Commissionerate (No Charge sheet filed/Not charged) | U/s.143,341,18 8 R/w Sec.149 & Sec.109 of IPC In response to the arrest of K.Chandra shekar Rao President of TRS Party and sitting MP of Mahaboobnagar Parliamentary constituency who had given a call for fast unto death on 29.11.2009 at Siddipet of Medak district for achieving separate Telangana State. In this connection A2 to A8 have formed into an unlawful assembly violating the prohibitory orders and gathered at New bus Stand area, Chennur and staged dharna and Rastha roko and obstructed the traffic. The members of unlawful assembly also disobeyed the orders of Section 144 Cr.PC promulgated by Tahshildar, Chennur and caused annoyance to the | | |



వాణిజ్య

# స్టాక్ మార్కెట్లు రయ్.. రయ్

## సెన్సెక్స్ 742, నిఫ్టీ 232 పాయింట్లు వృద్ధి

## ఒక్కరోజే రూ.3.29 లక్షల కోట్లు ఎగిసిన మదుపరుల సంపద



### మార్కెట్ విలువ జూమ్

స్టాక్ మార్కెట్ల భారీ లాభాలతో మదుపరుల సంపద పెద్ద ఎత్తున పెరిగింది. బుధవారం ఒక్కరోజే బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.3.29 లక్షల కోట్లు ఎగబాకింది. రూ.3,29,520.27 కోట్లు ఎగిసి రూ.3,25,40,108.97 కోట్లకు చేరింది. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) మార్కెట్లలోకి పెట్టుబడులు తీసుకురావడం కలిసొచ్చిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, మంగళవారం మార్కెట్లకు సెలవు అవగా, సోమవారం సెన్సెక్స్ 326 పాయింట్లు కోల్పోయిన విషయం తెలిసిందే. నిఫ్టీ కూడా82 పాయింట్లు దిగజారింది. ఈ నేపథ్యంలో బుధవారం మార్కెట్లు ఈ స్థాయిలో పరుగులు పెట్టడం ఇన్వెస్టర్లకు లాభించింది.

### మార్కెట్ లాభాలకు కారణాలు

- అమెరికా, బ్రిటన్‌లో తగ్గిన ద్రవ్యోల్బణం గణాంకాలు
- రాబోయే ద్రవ్యసమీక్షల్లో ఆయా దేశాల్లో వడ్డీరేట్లకు కోత పడుతుందన్న అంచనాలు
- మదుపరులను ఆకట్టుకున్న ఐటీ, బ్యాంకింగ్ రంగాల షేర్లు
- లాభాల్లో ఆసియా సహా అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు
- జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఆశాజనకంగా నమోదవుతున్న కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు

ముంబై, నవంబర్ 15: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల మోత మోగించాయి. అమెరికాలో ద్రవ్యోల్బణ గణాంకాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఐటీ, బ్యాంకింగ్, చమురు-గ్యాస్ రంగాల షేర్లు మదుపరులను అమితంగా ఆకట్టుకున్నాయి. ధరలు దిగొస్తే మున్ముందు ద్రవ్యసమీక్షల్లో ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ కీలక వడ్డీరేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు ఇన్వెస్టర్లలో బలంగా ఉండటమే ఇందుకు కారణం. అంతేగాక దేశీయంగానూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కూ వడ్డీరేట్ల కోతకు వీలు కలుగుతుందన్న ఆశాభావం నెలకొన్నది. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్, నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీలు ఒక శాతానికిపైగా పుంజుకున్నాయి. నిజానికి ఉదయం ఆరంభం నుంచే సూచీలు భారీ లాభాల్లో మొదలయ్యాయి. సమయం గడుస్తున్న కొద్దీ అంతకంతకూ పెరుగుతూపోయాయి. దీంతో సెన్సెక్స్ 742.06 పాయింట్లు లేదా 1.14 శాతం ఎగిసి 65వేల మార్కును దాటి 65,675.93 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 813.78 పాయింట్లు ఎగబాకడం విశేషం. నిఫ్టీ సైతం 231.90 పాయింట్లు లేదా 1.19 శాతం అందుకుని 19,675.45 వద్ద నిలిచింది.

**రియల్టీ షేర్లు ఆకర్షణీయం**

రియల్ ఎస్టేట్ షేర్లు అత్యధికంగా 2.97 శాతం పెరిగాయి. ఆ తర్వాత ఐటీ (2.29 శాతం), టెక్నాలజీ (2.12 శాతం), ఆటో (1.65 శాతం), చమురు-గ్యాస్ (1.55 శాతం), ఎనర్జీ (1.41 శాతం) రంగాల షేర్లు లాభపడ్డాయి. అలాగే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 1.13 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.91 శాతం చొప్పున పెరిగాయి. ఈసారి పండుగ సీజన్‌లో అమ్మకాలు ఆకర్షణీయంగా జరుగడం, ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) రెండో త్రైమాసికానికి (జూలై-సెప్టెంబర్)గాను కార్పొరేట్ సంస్థలు ప్రకటిస్తున్న ఆర్థిక ఫలితాలు బాగుండటం కలిసొచ్చిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రిసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ అన్నారు. ద్రవ్యోల్బణ గణాంకాలు దిగువ ముఖం పట్టడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చిందని వ్యాఖ్యానించారు. ఇక షేర్లవారీగా చూస్తే.. టెక్ మహీంద్రా షేర్లు గరిష్ఠంగా 3.77 శాతం లాభపడ్డాయి. టాటా మోటర్స్, ఇన్ఫోసిస్, విప్రో, టాటా స్టీల్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్ షేర్లూ పెరిగాయి.

**గ్లోబల్ మార్కెట్లలో..**

ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఐరోపా మార్కెట్లలోనూ లాభాలు నమోదవడం.. దేశీయ స్టాక్ మార్కెట్ల ఆరంభానికి కొత్త ఉత్సాహాన్ని అందించింది. ఇక మంగళవారం అమెరికా మార్కెట్లు భారీ లాభాలను సొంతం చేసుకోవడం కూడా ఇక్కడి మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చినట్టు చెప్తున్నారు.

## ఐఆర్ఈడీఏ ఐపీవో ప్రైస్‌బ్యాండ్ రూ.30-32

న్యూఢిల్లీ, నవంబర్ 15: కేంద్ర ప్రభుత్వం వాటాల్ని విక్రయిస్తున్న ఇండియన్ రెన్యువల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఐఆర్ఈడీఏ)తొలి పబ్లిక్ ఆఫర్‌కు ప్రైస్‌బ్యాండ్‌ను నిర్ణయించింది. ఈ నెల 21న మొదలై 23న ముగియనున్న ఈ ఆఫర్‌లో ఒక్కో ఈక్విటీ షేరును రూ.30-32 ధరల శ్రేణిలో విక్రయిస్తారు. గత ఏడాది మే నెలలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఐపీవో తర్వాత పబ్లిక్‌కు వాటాల్ని ఆఫర్ చేస్తున్న ప్రభుత్వ సంస్థ ఇదేకావడం గమనార్హం. ఈ ఆఫర్‌లో కేంద్ర ప్రభుత్వం 26.8 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. వీటితో పాటుగా రూ.10 ముఖ విలువ కలిగిన 40.3 కోట్ల తాజా ఈక్విటీ షేర్లను కంపెనీ ఆఫర్ చేస్తుంది. అంటే మొత్తం 67.1 కోట్ల షేర్లు ఈ ఐపీవో ద్వారా పబ్లిక్‌కు జారీ చేయనున్నారు. ఆఫర్ ప్రైస్‌బ్యాండ్‌ను త్వరలో ప్రకటిస్తారు. ఆఫర్‌లో 50 శాతం అర్హులైన సంస్థాగత ఇన్వెస్టర్లకు, 15 శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు విక్రయిస్తారు. 35 శాతం షేర్లను రిటైల్ ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేశారు. 18.75 లక్షల షేర్లను సంస్థ ఉద్యోగులకు కేటాయిస్తారు.




## కల్యాణ్ జ్యూవెల్లరీ లాభం 135 కోట్లు

ముంబై, నవంబర్ 15: ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ కల్యాణ్ జ్యూవెల్లర్స్.. ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) రెండో త్రైమాసికమైన జూలై-సెప్టెంబర్‌లో రూ.134.87 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. నిరుడు జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.105. 92 కోట్లతో పోలిస్తే 27.33 శాతం పెరిగింది. కాగా, సమీక్ష కాలంలో కంపెనీ ఆదా యం ఏడాది ప్రాతిపదికన 27.11 శాతం ఎగబాకి రూ.3,472.91 కోట్ల నుంచి రూ.4,414.53 కోట్లకు చేరుకున్నట్టు కంపెనీ ఈ సందర్భంగా తెలియజేసింది. అమ్మకాలు ఆశించిన స్థాయిలో ఉండడం కలిసొచ్చిందని సంస్థ వర్గాలు పేర్కొన్నాయి.

